క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తుంగతుర్తి /మద్దిరాల : తుంగతుర్తి మండల కేంద్రంలోని 132కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ ఏఈఈ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 132కేవీ తుంగతుర్తి సబ్‌స్టేషన్ పరిధిలోని మద్దిరాల మండలం 33కేవీ సబ్ సేష్టన్‌లోని రెడ్డిగూడెం ఫీడర్, ముకుందాపురం ఫీడర్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. అందుకు సబ్‌స్టేషన్ పరిధిలోని రెడ్డిగూడెం, ముకుందాపురం ప్రజలు, రైతులందరూ సహకరించాలని కోరారు.

సాంస్కృతిక సారథి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంట భిక్షపతి



భానుపురి : తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంట భిక్షపతి ఎన్నికయ్యారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం భిక్షపతి మాట్లాడుతూ.. కళాకారుల సమస్యల పట్ల మరింత బాధ్యతగా పనిచేస్తానని, సాంస్కృతిక సారథి బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

నేడు గోదాదేవి అమ్మవారి పుట్టినరోజు వేడుకలు

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఆండాళ్ గోష్టి భక్తబృందం ఆధ్వర్యంలో శ్రీగోదా అమ్మవారి తిరునక్షత్రం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు, కార్యనిర్వహణాధికారి వై శ్రీనివాసరెడ్డిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు గోదా అమ్మవారికి నవకలశ తిరుమంజన స్నపనం, పంచామృతములతో అభిషేకం నిర్వహించి విశేష అర్చనలు చేపట్టనున్నట్లు తెలిపారు.

సూర్యక్షేత్రాన్ని సందర్శించిన 101ఏళ్ల వృద్ధుడు



వృద్ధుడు లచ్చిరెడ్డిని సన్మానిస్తున్న సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దన్‌స్వామి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురంలో గల సూర్యనారాయణస్వామి ద్వాదశ ఆదిత్య క్షేత్రాన్ని మంగళవారం పెన్‌పహాడ్ మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన 101ఏళ్ల వృద్ధుడు ఆదిరెడ్డి లచ్చిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అతడు సూర్యనారాయణ స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. ఈక్షేత్రానికి తాను నాలుగేళ్ల కిందట ఒకసారి వచ్చానని, ఇది రెండోసారి అని తెలిపారు. సూర్యనారాయణ స్వామి ఆరోగ్యాన్ని ప్రసాదించే దేవుడని అన్నారు. తాను 101ఏళ్ల వయసులో కూడా ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డిని సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకుడు జనార్దన్‌స్వామి సన్మానించారు. కార్యక్రమంలో బీరవోలు ఇంద్రారెడ్డి, గణపురం నరేష్, అర్చకులు ఉన్నారు.


సాంబశివుడికి ఘన నివాళి



సాంబశివుడి జయంతిలో పాల్గొన్న నాయకులు

తిరుమలగిరి : తెలంగాణ ఉద్యమ నాయకుడు, మావోయిస్టు పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి కొనపూరి సాంబశివుడి 57వ జయంతిని మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, కందుకూరి సోమయ్య, కడెం మల్లయ్య, నారి పరమేష్, కడెం లింగయ్య, కిరణ్, యాదగిరి, లింగయ్య, వెంకన్న, రాజు, నాగరాజు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు గుర్తింపు



ఉద్యోగులను సన్మానిస్తున్న సిబ్బంది

అర్వపల్లి : అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు ప్రజల్లో తగిన గుర్తింపు ఉంటుందని మండల వైద్యాధికారి సీహెచ్.మణిదీప్ అన్నారు. అర్వపల్లి పీహెచ్‌సీ నుంచి బదిలీపై వెళ్లిన సీహెచ్‌ఓ చరణ్, నర్సింగ్ ఆఫీసర్ రమాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ కె.లక్ష్మీనారాయణలను మంగళవారం పీహెచ్‌సీలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి ఎం.బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, నర్సింగ్ ఆఫీసర్‌లు పాల్గొన్నారు.

జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



చివ్వెంల : జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు



పెన్‌పహాడ్ : పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ లాలు

భానుపురి (సూర్యాపేట) : తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని టీజేఎస్ నాయకుడు కుంట్ల ధర్మార్జున్ అన్నారు. మంగళవారం పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు కందుల రమేష్, నాయకులు దొండ శ్రీను, గోవర్దన్, అంజయ్య, మీర్ అక్బర్, విజయ్, సికిందర్, బాబా, లింగరాజు, బత్తిని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

అమరుల స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు జరిగిందని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుంట్ల ధర్మార్జున్ అన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, తెలంగాణ ప్రజా ఉద్యమనౌక గద్దర్, ప్రజాస్వామికవాది జహీర్ అలీఖాన్ వర్ధంతి సందర్భంగా స్థానిక జన సమితి జిల్లా కార్యాలయంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సకల జనుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో పదేళ్ల పాటు వనరుల విధ్వంసమే జరిగింది తప్పా అభివృద్ధిలో ముందుకు పోలేకపోయామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు గట్ల రమాశంకర్, యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్, మైనార్టీ నాయకులు ఫరీదొద్దీన్, మునేష్, హరీష్, రాజు ఉన్నారు.

ఎస్పీ కార్యాలయంలో ..

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఏఎస్పీ నాగేశ్వర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్పయోధుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ఐ నారాయణరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు (ఎస్) : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, పలు రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

చివ్వెంల : తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్‌కుమార్, ఎంపీఓ దయాకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మలి తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రటానికి తహసీల్దార్ లాలు, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి జయశంకర్ అన్నారు. ప్రతిఒక్కరూ ఆయన ఆశయాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సంజీవయ్య, ఆర్ఐ రంజిత్‌రెడ్డి, సూపరింటెండెంట్ బాణాల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయం, జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ సందీప్‌కుమార్, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంఈఓ బి.బాలునాయక్, మండల నోడల్ అధికారి కుంభం ప్రభాకర్, హెచ్‌ఎం సీహెచ్.నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ నర్సింహరాజు, సీఓలు సంతోష, రేణుక, నవీన్, టీఏలు దీపిక, నాగమణి, యాదమ్మ, సిబ్బంది రాములు, రాము, ఉప్పలమ్మ, ఉపాధ్యాయులు యాదగిరి, శంకర్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

నాగారం : తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ మలిదశ ఉద్యమనేత ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతిని మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మారయ్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ముత్తయ్య, వెంకన్న, ఏపీఓ రవి, సిబ్బంది అక్తర్, శ్రావణ్, జానిమియా, వెంకన్న, రాంనరేష్, చింతల సురేష్, రాధిక, విజయ, హైమావతి పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండగాని రాములుగౌడ్, పట్టణ అధ్యక్షుడు గోపాగాని శ్రీనివాస్, గునిగంటి సంతోష్, తడకమళ్ల రవికుమార్, గోపగాని వెంకన్న, యాకునాయక్, రాములునాయక్, భిక్షం, రవి ఉన్నారు.

మద్దిరాల : మలి తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అమీన్‌సింగ్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ వహీద్, సీనియర్ అసిస్టెంట్ ఉప్పలయ్య, సిబ్బంది మల్సూర్, ఉపేందర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి బాలు అన్నారు. మంగళవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంతో పాటు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, బీఆర్‌ఎస్ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సునీత, ఎంపీఓ శశికళ, కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అర్వపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు



నూతనకల్ : ఎంపీడీఓ కార్యాలయంలో ..



నాగారం : ఎంపీడీఓ కార్యాలయంలో..



భానుపురి (సూర్యాపేట) : జయశంకర్, గద్దర్, జహీర్‌అలీఖాన్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



ఆత్మకూరు (ఎస్) : జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది



మద్దిరాల : జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్



తుంగతుర్తిలో నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భక్తాంజనేయస్వామి ఆలయంలో పూజలు



అలంకరణలో ఆంజనేయస్వామి

భానుపురి : సూర్యాపేట పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం రోడ్డులో గల ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ మంగళవారం పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకం, పూజలు చేపట్టారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు ధరూరి రామానుజచార్యులు మాట్లాడారు. కార్యక్రమంలో ధరూరి శ్రీధరాచార్యులు, ఫణికుమార్‌చార్యులు పాల్గొన్నారు.

సంతోషిమాత ఆలయంలో..

శ్రావణ మంగళవారాన్ని పురస్కరించుకొని శ్రీసంతోషిమాత దేవాలయంలో మంగళగౌరీ పూజలు ఘనంగా నిర్వహించారు. క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకాలు వడమాల సేవ నిర్వహించి అష్టోత్తర నామ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ఇరువంటి శివరామకృష్ణశర్మ, బట్టారం వంశీకృష్ణశర్మ, కమిటీ సభ్యులు యామా వెంకటేశ్వర్లు, ఆలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం పాల్గొన్నారు.

మారణహోమాన్ని ఆపాలి



నిరసన ప్రదర్శన చేస్తున్న ఐద్వా నాయకులు

సూర్యాపేట : పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణహోమాన్ని వెంటనే నిలిపివేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలోని 11వవార్డు రాయినిగూడెంలో పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడిని నిరసిస్తూ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ, నాయకులు కొప్పుల రజిత, నామ శిరీష, నామ గంగమ్మ, కామల్ల సునీత, చింతమల్ల వినోద, వెలగబోయిన కల్పన, సువర్ణ, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

చివ్వెంల : సూర్యాపేట మండలంలోని జాగోతుతండాలో దివ్యాంగురాలు రమాదేవిని హత్య చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని గుంపుల గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఈదయ్యబాబు, శేఖర్ రెడ్డి, విజయ్‌కుమార్, శివకుమార్, వెంకన్న తదితరులు ఉన్నారు.

సీఐ, ఎస్ఐని సస్పెండ్ చేయాలని రాస్తారోకో



జిల్లా కోర్టు ఎదుట రాస్తారోకో చేస్తున్న న్యాయవాదులు

చివ్వెంల : జనగామలో న్యాయవాద దంపతులు గద్దల అమృతరావు-కవిత దంపతులపై దాడికి పాల్పడిన సీఐ రఘుపతి, ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేయాలని సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విధులు బహిష్కరించి కోర్టు ఎదుట రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే అడ్వకేట్ ప్రొటక్షన్ చట్టం ఏర్పాటు చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అడ్వకేట్‌లకు రక్షణ లేకుండా పోతుందని, వృత్తిలో కొనసాగాలంటే భయం వేస్తుందన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని న్యాయవాదులకు సర్దిచెప్పడంతో రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డవుకు మల్లయ్య, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు ఉన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్లు

పెన్‌పహాడ్ : ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ కార్మికలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తోట శ్రవణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్క ఎలక్ట్రిషన్ లేబర్‌కార్డు తీసుకొని ప్రభుత్వ కార్మిక సంక్షేమ శాఖ ద్వారా అందే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిషన్ సభ్యులకు లేబర్ కార్డులు అందజేశారు. అనంతరం మండల తహసీల్దార్ లాలుకు ఎలక్ట్రికల్ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగేంద్రబాబు, మండాది నాగరాజు, పొట్టబత్తిని జానయ్య, బ్రహ్మాచారి, రాంబాబు, సంపత్, వెంకన్న, రహీం, ఉపేందర్, భార్గవ్, ప్రవీణ్, ముత్తు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపర్చాలి

మద్దిరాల : చదువులో వెనకబడిన విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సెక్టోరియల్ అధికారి శ్రవణ్‌కుమార్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మద్దిరాల, నూతనకల్, ఆత్మకూర్(ఎస్) మండలాల ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ రాములునాయక్, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు తండు వెంకట్ నారాయణగౌడ్, ఆర్‌పీ అయోధ్య, గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్, కరుణాకర్, పుల్లయ్య ఉన్నారు.

కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

భానుపురి (సూర్యాపేట) : రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొజ్జ పరశురాములు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరుశరాములు, రాష్ట్ర కార్యదర్శి కలకొండ ఆదినారాయణ, పోలంపల్లి శ్రీనివాస్ మాదిగ, సంపత్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన కరపత్రం విడుదల

అర్వపల్లి : సూర్యాపేట పట్టణంలో ఈనెల 11న తెలంగాణ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించే ఉద్యమ కళాకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పూలే, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య కోరారు. మంగళవారం అర్వపల్లిలో ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకుడు ఎర్ర అనుదీప్, అధ్యక్షుడు శివరామకృష్ణ, కార్యదర్శి ఉపేందర్, కృష్ణ, అంబిక, సంతోష్, వెంకటమ్మ పాల్గొన్నారు.

ప్రజలకు రక్షిత మంచినీటిని అందించాలి



పెన్‌పహాడ్ : స్వచ్ఛదనం -పచ్చదనంలో పాల్గొన్న డీపీఓ యాదగిరి, డీఎల్‌పీఓ నారాయణరెడ్డి



తిరుమలగిరిలో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

పెన్‌పహాడ్ : గ్రామాల్లో ప్రజలకు రక్షిత మంచినీటిని అందించాలని డీపీఓ యాదగిరి, డీఎల్‌పీఓ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా తాగునీటి వనరుల నిర్వహణ కార్యక్రమంలో తాగునీటిని పరీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారులు గ్రామాల్లో తాగునీటి పైపులైన్లకు ఎలాంటి లీకేజీలు లేకుండా అరికట్టాలన్నారు. నెలకు మూడు సార్లు ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఎంపీఓ సంజీవయ్య, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తిరుమలగిరి : ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు కోరారు. పచ్చదనం – స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 1వ వార్డు శాఖా గ్రంథాలయం వద్ద మున్సిపల్ సిబ్బంది పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, 1వ వార్డు కౌన్సిలర్ భాస్కర్, మేనేజర్ బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం'లో పారిశుద్ధ్య పనులు

అర్వపల్లి : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జాజిరెడ్డిగూడెంలో మంగళవారం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రెయినేజీలు శుభ్రం చేయడంతో పాటు ఓవర్‌హెడ్ ట్యాంక్‌లను క్లోరినేషన్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, గ్రామ ప్రత్యేక అధికారి బి.సందీప్‌కుమార్, కార్యదర్శి నెహ్రూనాయక్, కార్మికులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేకాధికారి బాలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ తమ ఇంట్లోని నీటి ట్యాంకులను వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవాలని సూచించారు. మానవాళి జీవితానికి చెట్టు ఎంతో ఉపయోపగపడుతుందని, వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సునీత, ఎంపీఓ శశికళ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల కృషి



పాఠశాలలో కళావేదిక నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న పూర్వ విద్యార్థులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి ఆయా పాఠశాలల పూర్వ విద్యార్థులు ఎంతో కృషి చేస్తున్నారని తిమ్మాపురం కాంప్లెక్స్ హెచ్‌ఎం కుంభం ప్రభాకర్ తెలిపారు. గ్రామంలోని జెడ్పీ పాఠశాలలో పూర్వవిద్యార్థుల సహకారంతో సుమారు రూ.3లక్షలతో చేపట్టే కళావేదిక నిర్మాణానికి ఆయన పూర్వ విద్యార్థులతో కలిసి శంకుస్థాపన చేశారు. పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రతిఏటా ఆయా పాఠశాలల్లో చదువుల్లో ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ పాఠశాలల అభివృద్ధికి సుమారు రూ.8లక్షల నిధిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు రత్నం లక్ష్మాజీ, గంగ నాగార్జున్‌రెడ్డి, మారం లింగారెడ్డి, సార్ల వెంకన్న, జీడి భిక్షం, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వి.రవీందర్‌రెడ్డి, చైర్‌పర్సన్‌లు కర్నాని శైలజ, బొడ్డు స్వప్న, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

తిరుమలగిరి : పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు జీఓ జారీ చేయడం పట్ల కాంగ్రెస్ పట్టణ నాయకులు మంగళవారం సాయంత్రం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందుల సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బాణసంచా కాల్చి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కాబోతుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు వై.నరేష్, పార్టీ జిల్లా అధ్యక్షుడు సంకెపల్లి కొండల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య, పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, జమ్మిలాల్, మూల అశోక్‌రెడ్డి, సుంకరి జనార్దన్, ఎండీ.అఫీజ్, జితేందర్, శాగంటి రాములు, రాపాక సోమేష్, కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను, కిష్టునాయక్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతులు చేపట్టాలని ఆందోళన

చివ్వెంల : మండల పరిధిలోని రాజుతండాకు వెళ్లే రహదారికి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు మంగళవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సూర్యాపేటకు చెందిన కొంత మంది వ్యాపారులు గ్రామానికి చెందిన రైతుల వద్ద భూములను లీజుకు తీసుకుని మట్టిని టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారని, దీంతో రహదారిలో భారీ గుంతలు ఏర్పడ్డాయన్నారు. అధికారులు స్పందించి టిప్పర్లు రహదారిపై వెళ్లకుండా చూడాలని, అదే విధంగా రహదారికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో దరావతు భద్రునాయక్, ధరావతు దస్రూ, దరావతు నాగు, ధరావతు శంకర్, సులేమాన్, దానేలు, గంగ్యా తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన ముద్దంగుల సుజాత (35) మంగళవారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. మృతురాలికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.